క్లుప్తంగా

శ్రీసరస్వతి శిశు మందిర్ వార్షికోత్సవం



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

కమలాపూర్ : మండలం కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల 21వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి విజయ, ఎంపీటీసీ మెండు రాధిక, పాఠశాల ప్రబంధకారిణి దోమకుంట్ల ఓం ప్రకాష్, కమిటీ సభ్యులు పోతునూరి శేఖర్, ప్రధానోపాధ్యాయురాలు హెచ్ఎం గుడికందుల స్వరూపరాణి, వాసవి క్లబ్ సభ్యులు మాడిశెట్టి రజిత, భూపతి ధనలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

పరకాల: మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకాకపోవడంతో పరకాల మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు పరకాల ఎంపీపీ టి.స్వర్ణలత తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన బుధవారం పరకాల మండల సర్వసభ్య సమావేశం ప్రారంభమైనప్పటికీ అధికారులు, రెండు గ్రామాల సర్పంచ్‌లు మాత్రమే హాజరుకావడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

ఎల్కతుర్తి: మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి గార్డెన్‌లో నేడు (గురువారం) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే (డిజిటల్ హిందూ) సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుడితాటి చిరంజీవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ సీనియర్ నాయకుడు, మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ పోల్సానీ మురళీధర్‌రావు హాజరు కానున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హెచ్ఎంపై చర్య తీసుకోవాలి

ఆత్మకూరు: మధ్యాహ్నభోజన కార్మికురాలిపై వేధింపులకు పాల్పడ్డ కటాక్షపూర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలని మధ్యాహ్నభోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధర్మల రాంమూర్తి డిమాండ్ చేశారు. మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలపై ఆసంఘం నాయకులు బుధవారం మండలకేంద్రంలో తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ.. మండలంలోని కటాక్షపూర్‌లో భోజనకార్మికురాలు రమను హెచ్ఎం రజిత వేధించడం వల్ల ఆత్మహత్యకు యత్నించి, ములుగు ఆస్పత్రిలో చికిత్స పొందుతుందని తెలిపారు. విద్యాశాఖ అధికారులు భోజన కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్నభోజన వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వైనాల విజయ, కార్యదర్శి అజ్మత్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



పరామర్శిస్తున్న ప్రజాప్రతినిధులు

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం తల్లి మంగ కొమురమ్మ, మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన బండి రుక్కమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట జెడ్పీటీసీ వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనీత, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జక్కుల రమేష్ తదితరులు ఉన్నారు.

నేడు కోతులనడుమలో ఆత్మీయ సమ్మేళనం

ఎల్కతుర్తి: మండల కేంద్రంలోని కోతులనడుమ గ్రామంలో నేడు (గురువారం) నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆపార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, హనుమకొండ జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

● ఎమ్మెల్యే సతీష్‌కుమార్



మహిళా సంఘం భవనానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఎల్కతుర్తి: సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. బుధవారం భీమదేవరపల్లి మండలం విశ్వనాథకాలనీ గ్రామంలో రూ.5లక్షల నిధుల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా నడిపేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అన్నికులాల ప్రజల, పలు రాష్ట్రాల మన్ననలు పొందుతున్న వ్యక్తి సీఎం కేసీఆరే అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పంటలు ఎండిపోకుండా ఉండేందుకు సాగునీరు అందించి బీడు బారిన నేలలను పచ్చని మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం మహిళలతో కలిసి ఆయన సెల్ఫీ ఫొటో దిగారు. మహిళలు ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్లతో పాటు ప్రజాప్రతినిధులకు శాలువాలు కప్పి సంత్కరించారు. కార్యక్రమంలో హనుమకొండ జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్, జెడ్పీటీసీ వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనీతరమేష్, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ భాస్కర్, మాజీ ఎంపీపీ సంగ సంపత్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారుపాటి మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

దళిత వ్యతిరేకితో విగ్రహ ఆవిష్కరణ అవమానకరం

● మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



మాట్లాడుతున్న మొలుగూరి భిక్షపతి

పరకాల: దళిత ఉద్యోగుల వలనే తెలంగాణ అభివృద్ధి చెందడం లేదంటూ దళిత జాతిని అవమానపర్చిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరించే నైతిక హక్కు లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. బీజేపీ పరకాల నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుడిని తెలంగాణ ముఖ్యమంత్రి చేస్తామని కేసీఆర్ దళితులను మోసం చేయగా, యావత్తు దళిత జాతిని అవమానపర్చే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే దళిత ఉద్యోగులను కించపర్చే విధంగా ధర్మారెడ్డి వ్యాఖ్యలు చేసిన విషయాన్ని దళితులు మరిచిపోలేదన్నారు. దళిత వ్యతిరేకి అయిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అవమానకరం అన్నారు. దళితులకు సేవ చేసే వ్యక్తులతోనే బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, ఇల్లు లేనివారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేసినప్పుడే వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఉంటుందన్నారు. దళితుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందన్నారు.

సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణరావు, కాచం గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ జయంత్‌లాల్, కార్యదర్శి ఎర్ర రామన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, పట్టణ ఉపాధ్యక్షుడు సంఘం పురుషోత్తం, మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మారేడుగొండ భాస్కరచారి, దుబాసి వెంకటస్వామి, దంచనాల సత్యనారాయణ, ఆకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● చందుపట్ల కీర్తిరెడ్డి



శాయంపేటలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

శాయంపేట : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన పల్లె పల్లెకు ఓబీసీ– ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పు రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ఉన్న చేనేత సహకార సంఘంలో కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. 27మంది ఓబీసీలకు మంత్రి వర్గంలో అవకాశం కల్పించిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కరోనా విపత్తులో రెండు సంవత్సరాలపాటు దేశ ప్రజలకు ఉచిత బియ్యాన్ని అందించింది మోదీ ప్రభుత్వమేనన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాంపెల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి పూర్ణచారి, గాజుల సంపత్, జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిళి, నరిహరిశెటి రామకృష్ణ, ఎర్ర రాకేష్‌రెడ్డి, దేవరాజ్, బాసాని నవీన్, సుమన్, చంద్రమౌళి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

‘నిరుద్యోగ మార్చ్’ను జయప్రదం చేయాలి

● బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాతున్న ప్రేమేందర్ రెడ్డి

దామెర: బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ మిలియన్‌మార్చ్‌ను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. మండలంలోని ల్యాదెళ్లలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ రెడ్డి మాట్లాడారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీలు చేస్తు నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండి పడ్డారు. ఉద్యోగ పరీక్షలు నిర్వహించడంలో టీఎస్‌పీఎస్సీ పూర్తిగా విఫలమైందని అన్నారు. కాగా, ఈ నెల 15న వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన నిరుద్యోగ మిలియన్ మార్చ్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పరకాల నియోజకవర్గం ఇన్‌చార్జ్ పెసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, జిల్లా నాయకులు రాజిరెడ్డి, గంకిడి బుచ్చిరెడ్డి, సూర చందర్, నియోజకవర్గ కోకన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల రాజ్‌కుమార్, గన్ను సతీష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు చంద్రకిరణ్, శక్తికేంద్రం ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలు ఆదర్శం



సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అయిలయ్య

కేయూ క్యాంపస్: మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ లాంటి మహనీయుల జీవితాలు ఆదర్శమని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య అన్నారు. డీఎంఎస్‌ఏ, డీబీఎస్‌ఏ, టీబీవీఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాలలో బుధవారం నిర్వహించిన జ్యోతిబాపూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజావేదిక కన్వీనర్ డాక్టర్ తిరుణహరి శేషు, తెలంగాణ బహుజన విద్యార్థి సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ చిర్రరాజు, డీబీఎస్‌ఏ జిల్లా అధ్యక్షుడు సురేందర్, భీమ్ ద్రమ్ రాష్ట్ర నాయకులు రజనీకాంత్, డీఎంఎస్‌ఏ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడు ఠాగూర్, డీబీఎస్‌ఏ కళాశాల అధ్యక్షుడు యోగి, ఆయా సంఘాల బాధ్యులు వెంకటేష్, అభినయ్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు డాక్టర్ బీఆర్.అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

హసన్‌పర్తి: యువతకు అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 56వ డివిజన్ గోపాలపురంలో అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రుద్రోజు మణీంధర్ నాథ్, అటికం రవీందర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు బైరి వెంకట్రాజం, డివిజన్ ప్రధాన కార్యదర్శి లోకిని చందర్, మాజీ ఉపసర్పంచ్ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సౌత్ క్యాపిటల్ ఏర్పాటు అనివార్యం

● నేడు హరిత కాకతీయ హోటల్‌లో ప్రత్యేక సదస్సు
● హాజరుకానున్న ఆకునూరి మురళి, కోదండరాం, పలువురు ప్రముఖులు



మాట్లాడుతున్న ప్రొఫెసర్ వెంకటనారాయణ

రామన్నపేట : ఐదు కేంద్ర పాలిత ప్రాంతాలు, 29 రాష్ట్రాలు కలిగిన విశాలమైన మన భారతదేశంలో పరిపాలన, న్యాయవ్యవస్థ పరంగా దక్షిణ రాష్ట్రాలకు ఢిల్లీ దూరంగా ఉన్న నేపథ్యంలో సౌత్ క్యాపిటల్ ఏర్పాటు అనివార్యమని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, లయన్ పింగళి సంపత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వరంగల్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రత్యేక క్యాపిటల్ సిటీతోపాటు సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అనాడు సౌత్ ఇండియాలో సౌత్ క్యాపిటల్, డివిజన్ బెంచ్ అవసరమని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఆశయంతో గురువారం ఉదయం 10.30 గంటలకు హరిత కాకతీయ హోటల్‌లో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సదస్సుకు టైమ్స్ ఆఫ్ ఇండియా బ్యూరో చీఫ్ కిమ్‌సుక్ నాగ్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతున్నట్లు తెలిపారు. సదస్సుకు మేధావులు, విద్యావంతులు పెద్దఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

జేపీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



దామెర: ఎంపీడీఓకు నోటీసు ఇస్తున్న జేపీఎస్‌లు



కేక్ కట్ చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

దామెర: నాలుగు సంవత్సరాల ప్రొబెషనరీ కాలం పూర్తిచేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలానికి చెందిన జేపీఎస్‌లు ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావుకు సమ్మె నోటీసు బుధవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. జేపీఎస్‌లుగా నియమించిన నాటి నుంచి 3 సంవత్సరాల ప్రొబెషనరీ కాలం పూర్తిగానే క్రమబద్ధీకరిస్తామని చెప్పిన ప్రభుత్వం, నాలుగు సంవత్సరాలు పూర్తిచేసినా క్రమబద్ధీకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యను పరిష్కరించకుంటే ఈ నెల 28 నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. నోటీసు అందజేసినవారిలో సందీప్, అమిత, ధర్మారెడ్డి, సిరివెన్నెల, మణిదీప్ తదితరులు ఉన్నారు.

నడికూడ: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులేషన్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు నాగరాజు కోరారు. విధుల్లో చేరి 4 సంవత్సరాల ప్రొబెషనరీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యలయ్యంలో కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. సర్వీస్‌ను గుర్తించి, ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

పైపులైన్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న రాంచంద్రనాయక్

శాయంపేట : మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో పైపులైన్ పనులను మంగళవారం ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ ప్రారంభించగా.. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామచంద్రనాయక్ బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖలో మహిళలకు అనేక పథకాలు



అవగాహన కల్పిస్తున్న హరికృష్ణ

శాయంపేట : మండలంలోని హుస్సేన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ గుండెకారి రజిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం తపాలా శాఖ ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ గురించి ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తపాలా శాఖ పరకాల అసిస్టెంట్ సూపరింటెండెంట్ హరికృష్ణ హాజరై ప్రసంగించారు. తపాలా శాఖలో మహిళలు, ఆడపిల్లల కోసం అనేక రకాల పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అందులో భాగంగా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ అనే పథకంలో 7.5శాతం అత్యధిక వడ్డీ రేటుతోపాటు ఒక వేయి నుంచి రెండు లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీపీఎం కోడెల రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గుండెకారి శ్రీనివాస్, బాపురావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఎల్కతుర్తి: పురుగుల మందు తాగిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. బుధవారం ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన గిన్నారపు రవి(45)కి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. రవి మొదటి భార్య తొమ్మిది సంవత్సరాల క్రితం మృతి చెందగా రాధికను పెళ్లి చేసుకున్నాడు. ఆమె అదేగ్రామానికి చెందిన తిరుపతితో వివాహేతర సంబంధం పెట్టుకొని ఈనెల 7న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో అదేరోజు మధ్యాహ్నం 2గంటలకు గిన్నారపు రవి ఇంట్లో ఉన్న పురుగులమందు తాగడంతో స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా రవి పరిస్థితి విషమించి, మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

పేదప్రజలకు వరం సీఎంఆర్ఎఫ్



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆత్మకూరు: పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల మున్సిపాలిటీ, పరకాల మండలం, ఆత్మకూరు, దామెర, నడికుడ మండలాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు బుధవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ధర్మారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ అందిస్తున్నామన్నారు. గత పాలకులు సీఎంఆర్ఎఫ్ అంటే తెలియకుండా చేసేదన్నారు. గత పాలనలో తమ అనుయాయులకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసేవారని తెలిపారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రేపు అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

పరకాల: భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించునున్నట్లు పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పరకాల పట్టణంలోని అన్ని ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు హాజరుకావాలని కోరారు.

ప్రెస్‌క్లబ్ సభ్యులు సమాచారం ఇవ్వండి

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యులకు పారదర్శకంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందజేయాలనే సదుద్దేశంతో సభ్యుల పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నట్టు అధ్యక్షుడు వేముల నాగరాజు తెలిపారు. ఈమేరకు సంబంధిత సమాచార పత్రాలను హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. సమాచార పత్రాలు ప్రెస్‌క్లబ్‌లో అందుబాటులో ఉంటాయని, ఈనెల 20 వరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సభ్యులు తమ సమాచారాన్ని అందజేయాలని కోరారు. సభ్యుడితోపాటు కుటుంబ సభ్యుల ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, ప్రెస్‌క్లబ్ ఐడీ కార్డ్, సంస్థ గుర్తింపు కార్డు, అక్రిడిటేషన్ కార్డ్ జిరాక్స్‌లను జతచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

శోభారాణి యాది సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యమ మిత్రులు

నయీంనగర్: కేయూ అధ్యాపకురాలు శోభారాణి యాదిసభ పోస్టర్, కరపత్రాన్ని హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేయూ ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ శోభారాణి చేసిన సాహిత్య, సామాజిక సేవలను యాది చేసుకోవడానికి ఈనెల 15వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న యాది సభకు ఉమ్మడి వరంగల్ నుంచి ఉద్యమ మిత్రులు, అధ్యాపకులు, విద్యార్థులు తరలిరావాలని కోరారు. సమావేశంలో ఎస్.రాంబ్రహ్మం, నల్లెల రాజయ్య, అవినాష్, సాయికిరణ్, లావణ్య, భరత్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం పార్ట్‌టైం అధ్యాపకురాలు, పీడిత ప్రజల గొంతుక దివంగత డాక్టర్ కందాల శోభారాణి యాదిసభను హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈమేరకు యాదిసభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పలు సంఘాల బాధ్యులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ చిర్ర రాజు, ప్రవీణ్, సతీష్, ఠాగూరు, అభిలాష్, అభిరామ్, శ్రీకాంత్, సాయి, బోస్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న షీటీమ్ ఎస్సై విద్యాసాగర్

హన్మకొండ: దాడులు, అఘాయిత్యాలపై మహిళలు, బాలికలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని షీటీమ్ ఎస్సై విద్యాసాగర్ సూచించారు. హనుమకొండ కిషన్‌పురలోని సిటీ మహిళా కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగాం వంటి సోషల్ మీడియాలో అమ్మాయిలు తమ వ్యక్తిగత ఫొటోలు, వివరాలను పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని చెప్పారు. సైబర్ నేరాల బారిన పడినట్లు గ్రహిస్తే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9505507575
9010299096 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
వి.రాజ్‌కుమార్ (S.R) : 9966290903 (ఎల్కతుర్తి)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 8074606274